
గుత్ప తండా సర్పంచ్ జ్యోతీమోహన్‌కు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

# బీఆర్ఎస్‌లోకి చేరికల జోరు

- గులాబీ గూటికి వివిధ పార్టీల నాయకులు
- సాదరంగా ఆహ్వానించిన మంత్రి, ఎమ్మెల్యేలు

వేల్పూర్/ఆర్మూర్/మాక్లూర్/బోధన్ రూరల్/పిట్లం/ ఎల్లారెడ్డి, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ పథకాలతోపాటు ఆయా నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధికి ఆకర్షితులపై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ మండలం అంక్సాపూర్ బీజేపీ ఎంపీటీసీ పడిగెల రవి, భీమ్‌గల్ పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు మహేశ్‌తోపాటు వారి అనుచరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. ఏర్గట్ల మండలం తడ్‌పాకల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ ఇప్ప గంగారెడ్డి, తాళ్లరాంపూర్ సొసైటీ డైరెక్టర్ సాయిరాం, బీజేపీ సీనియర్ నాయకుడు చిన్నుల శ్రీధర్, దాసరి సాగర్‌తోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. మెండోరా మండల కేంద్రానికి చెందిన బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుంటి బెనర్జీ, కోశాధికారి సుంకె విక్రమ్, నాయకులు దూమాల శేఖర్, మాకూరి వంశీ, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వేల్పూర్ మండలం పచ్చల నడ్కుడకు చెందిన ముస్లిం మైనారిటీ యువకులు, వాడి గ్రామానికి చెందిన బీజేపీ యువకులు, బెజ్జోరా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, బాల్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జుబేర్ చౌహు గులాబీ పార్టీలో చేరారు. వందల సంఖ్యలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం గులాబీ కండువాలు కప్పుకున్నారు.

**జీవన్‌రెడ్డి సమక్షంలో..**

ఆర్మూర్ నియోజకవర్గంలోని మాక్లూర్ మండలం వడ్యాట్‌పల్లి గ్రామానికి చెందిన జై భీం యూత్ సభ్యులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బడుగు సత్యం ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అంకాపూర్‌లోని తన నివాసంలో గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుత్ప తండా సర్పంచ్ జ్యోతీమోహన్, డొంకేశ్వర్ మండలం కోమట్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్లన్న ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జీవన్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, నాయకులు సుమీర్ హైమద్, భూషణ్, నిమ్మల ఒడ్డెన్న, చిరంజీవి, పాషా, సాయికుమార్, మధుసూదన్, ప్రమోద్, నవీన్, భార్గవ్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..**

బోధన్ నియోజకవర్గంలోని సాలూరా మండలం సాలూరాక్యాంప్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బోధన్ మండలం కల్దుర్కి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు నర్సన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ షకీల్, దమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**షిండే సమక్షంలో..**

జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన పది మంది కాంగ్రెస్ కార్యకర్తలు, గోద్మేగాం గ్రామానికి చెందిన పది మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే హన్మంత్ షిండే.. బీఆర్ఎస్‌లో చేరినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**వెల్లుట్లపేట గ్రామస్తులు..**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే సురేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు జలేంధర్‌రెడ్డి, సతీశ్, నర్సిహులలు తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తిమ్మానగర్ కాంగ్రెస్ కార్యకర్తలు


ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో చేరిన వెల్లుట్లపేట గ్రామస్తులు


అంక్సాపూర్‌కు చెందిన బీజేపీ ఎంపీటీసీ పడిగెల రవికి గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి


సాలూరా క్యాంప్ గ్రామానికి చెందిన యువకులకు గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే షకీల్

# అభివృద్ధికే జై..

- బీఆర్ఎస్ అభ్యర్థులకు వెల్లువెత్తుతున్న మద్దతు
- వివిధ సంఘాల ఏకగ్రీవ తీర్మానం

వేల్పూర్/కామారెడ్డి/రామారెడ్డి, నవంబర్ 5 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిచింది. మరోసారి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకునేందుకు వివిధ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్న గులాబీ పార్టీ అభ్యర్థులకు ప్రజల నుంచి రోజురోజుకూ ఆదరణ పెరుగుతున్నది. ఇందులో భాగంగా ఏర్గట్ల మండల కేంద్రంలోని మాదిగ, మేదరి సంఘ సభ్యులు, నడ్కుడ ఆటో యూనియన్, మోర్తాడ్ మండలం దోన్కల్, ధర్మోరా, శెట్‌పల్లి, రెంజర్లకు చెందిన ఆటో యూనియన్ల కుటుంబాలు ఆదివారం ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్‌రెడ్డికే మా ఓటు అంటూ ముక్తకంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలను మంత్రికి అందజేశారు. ప్రజల ఆదరాభిమానాలకు ప్రశాంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

**కామారెడ్డి డ్రైవర్లు, క్లీనర్ల యూనియన్ తీర్మానం..**

కామారెడ్డి పట్టణానికి చెందిన డ్రైవర్లు, క్లీనర్ల యూనియన్ బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌కే ఓటేస్తామని ఈ మేరకు సంఘ సభ్యులు అసోసియేషన్ భవనంలో ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. కేసీఆర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటే కామారెడ్డి మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. డ్రైవర్ల సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని గంప గోవర్ధన్ హామీ ఇచ్చారు.


ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్‌ను కలిసి మద్దతు తెలుపుతున్న వైశ్య సంఘం ప్రతినిధులు


వేములకు మద్దతుగా తీర్మాన కాపీని ఎంపీపీ ఉపేంద్రకు అందజేస్తున్న ఏర్గట్లకు చెందిన మాదిగ, మాల సంఘ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, పాల్గొన్న డ్రైవర్లు, క్లీనర్ల సంఘ సభ్యులు

**30 వైశ్య కుటుంబాల మద్దతు..**

రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన 30 వైశ్య కుటుంబాలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జజాల సురేందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రామారెడ్డి మండల వైశ్యసంఘ అధ్యక్షుడు పోతునూరి ప్రసాద్‌గుప్తా, ఉపాధ్యక్షుడు పడిగెల శ్రీనివాస్ గుప్తా, అడ్డగెల్ల శ్రీనివాస్‌గుప్తా, చందు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## బాజిరెడ్డి నామినేషన్ ఖర్చుకోసం..

నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ కోసం పలువురు ఆదివారం విరాళాలు అందించారు. ధర్పల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ నందు రూ. లక్షా 116, సిరికొండ మండలం కొండూర్ గ్రామానికి చెందిన అన్నం నారాయణరెడ్డి, చెల్లెం లింబారెడ్డి రూ.25 వేలు అందించారు. -ధర్పల్లి/సిరికొండ, నవంబర్ 5


నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

WANTED

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244

CHANGE OF NAME

★ I, RAVINDER ANGITI S/o. RAMULU (Old Name) R/o.H.No.1-3, Krishnajiwadi (V), Tadwai (M), Kamareddy Dist. Shall henceforth be known as ANGITI RAVINDER REDDY S/o.ANGITI RAMREDDY (Newname) for Fresh Passport
NTZ-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.